క్లుప్తంగా

బదిలీపై వెళ్లిన తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి సన్మానం



బదిలీపై వెళ్లిన సిబ్బందిని సన్మానిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

మునగాల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి బదిలీపై వెళ్లిన సీనియర్ అసిస్టెంటు సంజీవరావు, ఆర్ఐ రాధారెడ్డి, సర్వేయర్ సరిత, జూనియర్ అసిస్టెంట్ శంకర్‌లను బుధవారం తహసీల్దార్ వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కార్మిక సంక్షేమ శాఖ అధికారికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

కోదాడరూరల్ : కార్మిక సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ కార్మిక శాఖ సంక్షేమ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శేషర్వ తను బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ముత్యాలు, పిల్లలమర్రి వెంకన్న, ములకలపల్లి పద్మ, దాసరి వినాయకరావు, రాఘవరెడ్డి తదితరులు ఉన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

మునగాల : కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలను నిర్వహించబోయే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆరె రామకృష్ణారెడ్డి, సోమపంగు జానయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు, వ్యవసాయ కార్మికుల వాటా, కనీస వేతన చట్టం అమలుపై నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కోదాడ నియోజకవర్గ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

ఆదర్శ పాఠశాల తనిఖీ

మునగాల : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను బుధవారం జెడ్పీ డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, వసతి గృహంలో సరుకుల నిల్వలను పరిశీలించారు. వసతి గృహంలో నూతనంగా నిర్మించబోయే ఇంకుడు గుంతలకు ముగ్గు పోయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయానికి రూ.5 లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో గల ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం నిర్మాణానికి హుజూర్‌నగర్‌కు చెందిన పేరూరి అశోక్– జ్యోతి దంపతులు వారి తల్లిదండ్రులు రామయ్య, బుచ్చమాంబల జ్ఞాపకార్థం బుధవారం రూ.5 లక్షల 1 వేయి నూట పదహార్లను నిర్మాణ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవం



మార్కండేయ స్వామికి పూలమాల వేస్తున్న నాయకులు

నేరేడుచర్ల : మండల కేంద్రంలో మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రం మార్కండేయ, జిల్లా ఉపాధ్యక్షుడు ముషం నర్సింహా, చెరుకుపల్లి నర్సింహా, మండల ఉపాధ్యక్షుడు నక్క గిరి, నక్క శ్రీను, కొంగరి శ్రీను, చంద్రం, యాదగిరి, సోమశేఖర్, శివ, సత్యనారాయణ ఉన్నారు.

దారి ఇలా.. ప్రయాణించేదెలా



గణపవరం సమీపంలోని బ్రిడ్జి వద్ద బురదలో ఇరుక్కుపోయిన లారీ

మునగాల : మండలంలోని గణపవరం రోడ్డు వర్షానికి బురదమయం అయింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మండల కేంద్రం నుంచి గణపవరం వెలుపల వరకు సుమారు 5 కి.మీ మేర డబుల్ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం రూ.పది కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. దీంతో పాటు గణపవరం శివారులో రూ.8 కోట్లతో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టింది. కాగా, కాంట్రాక్టర్ బ్రిడ్జికి రెండు వైపులా మట్టి పోసి రోలర్‌తో చదును చేయకపోవడంతో వర్షాలకు మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు గత వారం రోజులుగా అవస్థలు పడుతున్నారు. లారీలు, ఆటోలు, ట్రాక్టర్లు బురదలో దిగబడుతుండడంతో నరక యాతన అనుభవిస్తున్నారు. రోడ్డు గుంతలమయం కావడంతో కోదాడ నుంచి వెలిదెండ వెళ్లే ఆర్టీసీ బస్సును డిపో అధికారులు నిలిపివేశారు. దీంతో ఈ దారిలో ఉన్న గ్రామాలకు చెందిన విద్యార్థులు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు లేకుండా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

బాధ్యత మరిచి.. రోడ్డు వెంటే పడేసి



రేపాలలో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం

మునగాల : మండలంలోని రేపాలలో రోడ్డు వెంట చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో దుర్వాసన వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పరిసర ప్రాంత ఇళ్లల్లోని చెత్తాచెదారాన్ని రోడ్డు వెంట పడవేస్తుండడంతో దోమల వ్యాప్తి ఉధృతమైందని చెబుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, తక్షణమే గ్రామపంచాయితీ సిబ్బంది స్పందించి చెత్తాచెదారాన్ని తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ ఫౌడర్ చల్లి శుభ్రం చేయాలని గ్రామానికి చెందిన డీవైఎఫ్ డివిజన్ కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్ కోరారు. గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డిని వివరణ కోరగా గతంలో చెత్తాచెదారం వేస్తున్న వారికి నోటీసులు ఇచ్చి అక్కడ శుభ్రం చేయించామని, తిరిగి మరల చెత్తాచెదారం వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. చెత్త వేసేవారికి నోటీసులు అందజేసి ముున్ముందు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

'మైహోం'కు ఫైవ్ స్టార్ అవార్డు



అవార్డు అందుకుంటున్న మైహోం పరిశ్రమ ఎండీ జూపల్లి రంజిత్‌రావు

మేళ్లచెరువు : గనుల నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు పాటించినందుకు మేళ్లచెరువు మండల కేంద్రం పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమకు సంబంధించిన మేళ్లచెరువు, చౌటపల్లి సున్నపురాయి గనులకు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ 2022– 23 సంవత్సరానికి గాను సస్టైనబుల్ డెవలప్‌మెంట్, మినరల్ కన్జర్వేషన్, సోషల్ రెస్పాన్సిబులిటీ విభాగంలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు లభించింది. బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్‌చంద్ర దూబే చేతుల మీదుగా మైహోం మేనేజింగ్ డైరెక్టర్ జూపల్లి రంజిత్‌రావు, పరిశ్రమ గనుల జనరల్ మేనేజర్ శ్రీనివాసరావులు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మట్లాడుతూ.. మైహోం పరిశ్రమ గనుల ప్రతిపాదిత నియమాలు అనుసరించడం, పర్యావరణ పరిరక్షణలో భద్రతా ప్రమాణాలు పాటించడంలో ముందున్నందున ఈ అవార్డు లభించిందన్నారు. పరిశ్రమ ఉద్యోగుల కృషి, క్రమశిక్షణ అవార్డు రావడానికి కారణమన్నారు.

క్రీడలతో మానసిక ఒత్తిడిని జయించొచ్చు

- జడ్జీలు శ్యాంసుందర్, భవ్య



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జడ్జీలు శ్యాంసుందర్, భవ్య

కోదాడరూరల్ : క్రీడలతో మానసిక ఒత్తిడిని జయించొచ్చని కోదాడ ప్రిన్సిపల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు శ్యాంసుందర్, భవ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కోదాడలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఐక్యమత్యం, స్నేహాభావం పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని తెలిపారు. నిత్యం ఒత్తిడితో ఉండే న్యాయవాదులు ప్రతిరోజు వ్యాయమం, క్రీడపోటీల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, చింతకుంట్ల రాంరెడ్డి, కొడారు వెంకటేశ్వరరావు, దొడ్డా శ్రీధర్, హేమలత, ధనలక్ష్మి, నాగుల్ పాషా, సిలువేరు వెంకటేశ్వర్లు, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

అలరించిన కళాకారుల నృత్య ప్రదర్శన



రవీంద్రభారతిలో హుజూర్‌నగర్ కళాకారులను సన్మానిస్తున్న నిర్వాహకులు

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా కళల పండుగ కార్యక్రమంలో హుజూర్‌నగర్‌కు చెందిన కళాకారులు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన దొంతగాని సత్యనారాయణ కళాబృందం ప్రదర్శించిన బోనాల జాతర పాట, నృత్య ప్రదర్శన అలరించాయి. అనంతరం నిర్వాహకులు కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, డ్యాన్స్ మాస్టర్లు వీరబాబు, నాన్జి, కళాకారులు గోవిందు, భద్రాచలం, భవాని, శైలజ, అఖిల, మణిదీప్, రామకృష్ణ, శ్వేత, సీమ నాగమణి, బిందు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఏజీపీగా కిషన్‌నాయక్



మఠంపల్లి : రాష్ట్ర హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా మఠంపల్లి మండలంలోని పాత దొనబండ తండాకు చెందిన భూక్యా కిషన్‌నాయక్ నియమితులయ్యారు. బుధవారం స్థానిక విలేకరులతో కిషన్ నాయక్ మాట్లాడారు. తాను మఠంపల్లిలో పదవ తరగతి వరకు చదివానని, వివిధ ప్రాంతాల్లో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తి చేశానన్నారు. తనను హైకోర్టు ఏజీపీగా నియమించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల సమస్యలపై అను నిత్యం పోరాడుతున్నట్లు పేర్కొన్నారు.

ఉద్యోగం నుంచి తొలగించాలి

హుజూర్‌నగర్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్‌కు చెందిన దళిత మహిళను దొంగతనం ఆరోపణతో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీస్ అధికారిని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలని అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజాకళాకారుడు బాదె నరసయ్య, ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్ గౌడ్‌లు కోరారు. ఈమేరకు బుధవారం వారు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు దార మనోహర్, లింగం కృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి : పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ గానీ సురేష్‌గౌడ్ అన్నారు. బుధవారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెంలో గల బ్రాంచ్ పోస్టు ఆఫీసులో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా సేవలను వివరించారు. కార్యక్రమంలో ఎంఓ జి.కోటయ్య, బీపీఎంలు, ఏబీపీఎంలు జుట్టుకొండ చంద్రయ్య, సంజీవ, బలరాం, రాము, పుల్లయ్య, బాష, శ్రీయాంక, తిరుపతయ్య, రమ్య, సతీష్, తేజ్, అంజయ్య, వెంకటాచారి, ప్రవీణ్, కృష్ణవేణి పాల్గొన్నారు.

మట్టపల్లిలో వైభవంగా నారసింహుని నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవం, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణ తంతను పూర్తిగావించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



హుజూర్‌నగర్‌లో రోడ్లకు ఇరువైపులా శుభ్రం చేయిస్తున్న వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కౌన్సిలర్

హుజూర్‌నగర్ : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో సిబ్బంది ఆయిల్ బాల్స్ వేశారు. రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించారు. మురుగు కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొమ్ము శ్రీను, వార్డు అధికారి నాగిరెడ్డి, జవాన్ వెంకటేశ్వర్లు, ఆర్పీ మంజుల, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

14వ వార్డులో..

14వ వార్డులో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. వార్డు అధికారి సత్యనారాయణ, జవాన్ సీతారాములు, కోలపూడి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మునగాల : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ అన్నారు. బుధవారం మునగాల మండలంలోని నేలమర్రి గ్రామంలో నిర్వహించిన 'స్వచ్ఛదనం -పచ్చదనం'కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని మురుగు కాలువలను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. గ్రామంలో ర్యాలీ తీశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మచ్చ సంతోష్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, ఈసీ కళ్యాణ్, ఆశావర్కర్లు మేరమ్మ, అలివేలు, అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్ వసంత, అంగన్‌వాడీ టీచర్లు, సంఘ బంధం సభ్యులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లి : స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మఠంపల్లి మండలంలోని లాలితండా, గుర్రంబోడుతండా, రామచంద్రాపురంతండా, బక్కమంతులగూడెం, కామంచికుంటతండా తదితర గ్రామాల్లో అధికారులు బుధవారం మురుగు కాలువలను సిబ్బందితో శుభ్రం చేయించారు. నీల్వ నీటిలో ఆయిల్‌బాల్స్ వేశారు. ట్యాంకుల్లో క్లోరినేషన్ పనులు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో కార్యదర్శులు ఉమ, గోపిరాజా, సరిత, రాజు పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వలంటీర్లు ఉన్నారు.

ఎల్- 28 లిఫ్ట్‌కు నీటి విడుదల



నీటిని విడుదల చేస్తున్న చైర్మన్ వలీసాబ్

గరిడేపల్లి : మండలంలోని కుత్బుషాపురం గ్రామంలో గల ఎల్– 28 ఎత్తిపోతల పథకానికి ఆ లిఫ్ట్ చైర్మన్ షేక్ వలీసాబ్ బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో ఆకుల కృష్ణ, బెల్లంకొండ శేఖర్, సట్ట నాగయ్య, వనపట్ల రమేష్, నకిరేకంటి వెంకటయ్య, షేక్ ఖాజావలి, హుస్సేన్, కారింగుల సోమయ్య, రైతులు పాల్గొన్నారు.

నదిలోకి వెళ్లకుండా చూడాలి

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను బుధవారం ఎంపీడీఓ హరిసింగ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. అదే విధంగా ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానదిని పరిశీలించి మత్స్యకారులు వేటకు, గ్రామస్తులు నదిలోకి వెళ్లకుండా చూడాలని కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవరకొండ చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

చెక్కుల పంపిణీ

మఠంపల్లి : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మంగారాథోడ్ అన్నారు. మండలంలోని 26 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను బుధవారం తాహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్ రెడ్డి, సింగారపు శ్రీను, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

ఎంపీడీఓలకు సమ్మె నోటీసులు అందజేత

గరిడేపల్లి : సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జీపీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్‌కే యాకూబ్ అన్నారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో రాజు, బాలకృష్ణ, నరేష్, బండ వెంకటరెడ్డి, దామోదర్, వీరబాబు, కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట వ్యాప్తంగా ఈనెల 8న గ్రామ పంచాయతీ కార్మికులు (సీఐటీయూ అనుబంధ సంఘం) సమ్మె చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్‌రన్‌మియా తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్మికులతో కలిసి సమ్మె నోటీస్‌ను ఎంపీడీఓ హరిసింగ్‌కు అందజేశారు. సంఘం మండల అధ్యక్షుడు సైదానాయక్, ఉపాధ్యక్షుడు అంజయ్య, నాయకులు పాండు, నాగలక్ష్మి, మైసయ్య, జోసు, నరేష్, కిట్టయ్య, వరమ్మ, శ్రీను, పాల్గొన్నారు.

రెండవ రోజూ న్యాయవాదులు విధుల బహిష్కరణ



హుజూర్‌నగర్‌లో కోర్టు వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

హుజూర్‌నగర్ : జనగామలో ఓ కేసు విషయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాద దంపతులైన అమృతారావు, కవితలపై సీఐ దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకోవడాన్ని ఖండిస్తూ రాష్ట్ర న్యాయవాద జేఏసీ పిలుపు మేరకు బుధవారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రెండవ రోజూ తమ విధులను బహిష్కరించి న్యాయస్థానం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు న్యాయవాదులు వినతిపత్రాలు అందజేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఏ.శ్రీనివాసరెడ్డి, జె.నాగేశ్వరరావు, యాదగిరి, అంజయ్య, డి.శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ రజితారెడ్డి

కోదాడరూరల్ : విద్యార్థులు, యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి సూచించారు. బుధవారం కోదాడ మండలంలోని గుడిబండలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. విద్యార్థులు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైన గంజాయి విక్రయిస్తున్నా, తాగుతున్నట్లు తెలిసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటీపీలు, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు చెప్పవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే 1930, లైగింక వేధింపులకు గురైతే 100 కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిల్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది వీర ప్రసాద్, నరేష్, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగర్జున తదితరులు ఉన్నారు.

మంత్రి ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, తదితరులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం- వెలిదండ మధ్యలో తాళ్లమల్కాపురం గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.90 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తాళ్లమల్కాపురం, వెలిదండ, కొత్తగూడెం, రంగాపురం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు మేకల నాగేశ్వరరావు, చెన్నగాని సాంబయ్య, వట్టికూటి బాబు, మంగళగిరి నాగరాజు, అబ్రహం, కందుల వెంకటేశ్వర్లు, ఆదూరి కోటయ్య, వెంకన్న, రాజు, అంజి, రఘు, కిరణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారుల యూనిఫాం అందజేత



సూపర్‌వైజర్లకు యూనిఫాం అందజేస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కుట్టిన యూనిఫాంను బుధవారం చిలుకూరులోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సూపర్‌వైజర్లకు ఎంపీడీఓ గిరిబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు క్లస్టర్ పరిధిలోని 6 అంగన్‌వాడీ కేంద్రాలకు, బేతవోలు క్లస్టర్ పరిధిలోని 8 అంగన్‌వాడీ కేంద్రాలకు 129 జతల యూనిఫాం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ ప్రతాప్‌సింగ్, ఏపీఎం దుర్గాప్రసాద్, సీసీ కందుకూరి గురుమూర్తి, మండల సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

11న సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

చిలుకూరు : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 11వ తేదీన జైగౌడ ఉద్యమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో గౌడ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. బుధవారం బేతవోలులో జయంతి పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మాజీ సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, మాజీ ఎంపీటీసీ సైదాబాబు, జై గౌడ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు సైదానాయక్ మృతి

నేరేడుచర్ల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గుగులోతు సైదానాయక్ (46) మృతి గుండెపోటుతో చెందారు. ఆయన మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, పాలకవీడు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సీపీఐ, సీపీఎం నాయకులు ధనుంజయనాయుడు, నగేష్, సైదానాయక్, లక్ష్మీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

నడిగూడెం : వ్యవసాయ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. విస్తరణాధికారులు, వ్యవసాయాధికారుల పోస్టులతో పాటు ఖాళీలన్నీ భర్తీ చేయాలని తెలిపారు.

రామస్వామి మృతి సీపీఎంకు తీరని లోటు

మోతె : సీపీఎం సీనియర్ నాయకుడు నిమ్మరబోయిన పెద్ద రామస్వామి మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. బుధవారం మండలంలోని బుర్కచర్ల గ్రామంలో పెద్ద రామస్వామి (75) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన మృతదేహంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ గ్రామ కార్యదర్శి కొక్కిరేణి సత్యనారాయణ, కొండ రాములు, పల్ల మరియమ్మ, గుగులోతు కృష్ణ, జెర్రిపోతుల లక్ష్మమ్మ, రావుల నర్సమ్మ, కొచ్చెర్ల జాన్‌వెస్లి తదితరులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

నడిగూడెం: మండలంలోని సిరిపురంలో బుధవారం ఓ వానరం ప్రమాదవశాత్తు మృతిచెందింది. గ్రామస్తులు దానికి బ్యాండ్ మేళంతో ఊరేగింపు నిర్వహించి, హిందూ సంప్రదాయం ప్రకారం ఖననం చేశారు. కార్యక్రమంలో పసుపులేటి యాదగిరి, తాళ్లూరి రమేష్, వట్టికూటి ప్రసాద్, బండారు నాగేశ్వరరావు, యాట సత్యనారాయణ, గుండ్లపల్లి బుచ్చిరాములు, ఒగ్గు శశికుమార్, మండవ నాగరాజు పాల్గొన్నారు.

ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలని వినతి

పాలకవీడు : ఎన్నికల సమయంలో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ ప్రకారం నిధులు కేటాయించాలని బీజేపీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి పాలకవీడులో డిప్యూటీ తహసీల్దార్ కమలాకర్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకులు మంద లాజరు, కుందూరు మట్టారెడ్డి, నరినాయక్ పాల్గొన్నారు.

రమేష్‌కు నివాళి

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో బుధవారం జరిగిన ఉద్దోజు రమేష్ దశదినకర్మలో మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, శివాలయ చైర్మన్ పాలేలి సూరయ్య పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.